మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 24 జనవరి 2024 పేజీలు 8

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై విచారణ



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రెండు పడకల గదుల ఇళ్ల పై అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో లబ్ధిదారుల అర్హత నిర్ధారణకుగాను విచారణను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖల సిబ్బంది 18 మందితో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారం రోజుల్లో ఈ బృందాలు వారి విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా ముందుగా మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర పట్టణ ప్రాంతాలలో బృందాలు విచారణను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 40 కాలమ్స్ ప్రొఫార్మాను రూపొందించి పూర్తి వివరాలను సేకరించడం జరుగుతుందని, ఈ బృందాలు రెండు పడకల గదుల ఇండ్లన్నింటిని తిరిగి పూర్తిగా విచారించి లబ్ధిదారుల అర్హతను గుర్తించి నిర్ధారించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విచారణ ప్రక్రియ కొనసాగుతున్నదని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు కలిసికట్టుగా పని చేద్దాం
- దేవరకద్ర నియోజకవర్గంలో బైక్ ర్యాలీ, ప్రత్యేక సమావేశం
- దేవరకద్రలో విస్తృతస్థాయి సమావేశంలో సిడబ్ల్యూసి వంశీచందర్ రెడ్డి

**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన స్ఫూర్తితో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అదే ఉత్సాహంతో గెలుపే లక్ష్యంగా పని చేద్దామని సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా





దేవరకద్రల నియోజకవర్గంలో నిర్వహించిన ర్యాలీ, ప్రత్యేక సమావేశంలో, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్ జోడోయాత్ర పేరుతో దేశాన్ని ఐక్యం చేసేందుకు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4080 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ నీ ప్రధాని చేసినందుకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే

మిగతా 2లో

## భూసేకరణ వివరాలు ధరణి పోర్టల్‌లో..

# మార్కింగ్ చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాలో కొనసాగుతున్న నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి పూర్తయిన భూసేకరణకు వివరాలను అవార్డుయుక్తంగా ధరణి పోర్టల్ లో మార్కింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నీటి పారుదల, రెవెన్యూ అధికారులతో భూసేకరణ, పునరావాసంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పరిధిలో సంబంధిత తహసీల్దార్లు ఆర్ అండ్ ఆర్ కొంకల పల్లి, బండరావిపాకుల సెంటర్లలో స్కూల్ బిల్డింగ్స్ కొరకు అనువైన స్థలం ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించారు. గోపాల్ దిన్నె రిజర్వాయర్‌కు సంబంధించి పురోగతిపై ఇరిగేషన్ ఎస్ఈతో సమీక్షించారు. గత రెండు సంవత్సరాల క్రితం చేపట్టిన గణప సముద్రం, బుద్దారం, ఖాన్ చెరువు రిజర్వాయర్లకు సంబంధించి పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా రిజర్వాయర్ల ఫీల్డ్‌లో ఉన్న సమస్యలు తొలగించి, ల్యాండ్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ప్రాజెక్ట్ ల భూ సేకరణ వివరాలను

మిగతా 2లో

# పకడ్బందీగా ఈఎస్ఎంఎస్

## కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్

**గద్వాల మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ నిరోధంలో పట్టుకున్న నగదు, మద్యం వివరాల నిర్వహణకు ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టం (ఈఎస్ఎంఎస్)ను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈ ఎస్ఎంఎస్ పోర్టల్‌లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, డేటా నిర్వహణ, జిల్లా ఎన్నికల అధికారులు, రాష్ట్ర సి ఈ ఓలు, జిల్లా, రాష్ట్రస్థాయి నోడల్ అధికారుల పాత్ర, తదితర అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల సీఈవోలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీరు మంగళ వారం న్యూ ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సందర్భంలో పట్టుకునే నగదు, మద్యంకు సంబంధించి జిల్లా, రాష్ట్రస్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని, ఇందులో భాగంగా అనుసరించవలసిన పద్ధతులు, ఎఫ్ఎస్‌టి బృందాలు, వ్యయ నిర్వహణ కమిటీలు ఆప్ ద్వారా డేటా నమోదు, జిల్లా ఎన్నికల అధికారుల బాధ్యతలు ,అదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల బాధ్యతలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విడత ఎన్నికలలో నగదు ,మద్యం సీజ్ చేసిన తర్వాత వాటి విడుదలకు సంబంధించిన వివరాలను సైతం అప్ లో పొందు పరచనున్నట్లు వారు వెల్లడించారు. అంతేకాక నగదుకు సంబంధించి క్యూఆర్ కోడ్ ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికలలో రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను 1 లక్ష 38 వేలమంది వినియోగించడం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ఈయాప్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లడుతూ నోడల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్విలేయన్స్ టీం సభ్యులతో అసెంబ్లీ ఎన్నికల తరహాలో హౌస్ అఫ్ పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు.




మిగతా 2లో

## రుద్రారం డబుల్ బెడ్ రూం ఇండ్లకు

# మంచినీటి సౌకర్యం లేదు

## - మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ నీటిని వాడుకుంటున్న ప్రజలు



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** నవాబ్ పేట మండలం పరిధిలోని రుద్రారం గ్రామ డబుల్ బెడ్ రూం ఇండ్లకు మంచినీటి సౌకర్యం లేదు అని అక్కడ ఉన్న స్థానికులు చెబుతున్నారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేశారు.వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ఉన్న కూడా సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు తమ గోడును పట్టించుకోవడం లేదని మీడియా దృష్టికి తీసుకు వచ్చారు.పక్కనే ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ దగ్గర వెళ్లి వాడుకుంటున్నామని అంటున్నారు.మురికి నీటిని వాడుకుంటే అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందని వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# మక్తల్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి

## - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ రూరల్ మేజర్ న్యూస్ :** మఖ్తల్ నియోజకవర్గ పరిధిలోని అమీన్ పూర్ గ్రామంలో చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహ ఏర్పాటు ఆనందకరమని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. అమీన్పూర్ గ్రామ సర్పంచ్ యశోదమ్మా భర్త కీ.శే వెంకట్ రెడ్డి, కుమారుడు కీ.శే. నరసింహ రెడ్డిల జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. మఖ్తల్ నియోజకవర్గ పరిధిలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో అతి త్వరలో డిగ్రీ కళాశాల తరగతులను ప్రారంభిస్తామని అన్నారు. మఖ్తల్ ప్రాంత విద్యార్థులు తెలివి తేటలలో ఎవరికీ తీసిపోరని, విదేశాల్లో సైతం చదువుకుంటున్నాలని, జాతీయ స్థాయిలో సైతం పలువురు సత్తా చాటారని గుర్తు చేశారు. విద్యా పరంగా మఖ్తల్ ను మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్కోటి నారాయణ రెడ్డి, ఎల్కోటి జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విఘ్నేశ్వర్ రెడ్డి, యంపిటిసి, శాసమొళ్ళ శేఖర్ రెడ్డి,కార్తీక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు ఖాసిం, లక్ష్మణ్, ఓబులాపూర్ సర్పంచ్ శంకరమ్మ తిమ్మయ్య, ఖాలింపాషా, ఓబుల్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, సత్య రెడ్డి, చాకలి శంకరప్ప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తా



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గంలో చిన్న చింతకుంట మండల యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తానని నూతనంగా ఎన్నికైన చిన్న చింతకుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.రంజిత్ కుమార్‌రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తానని నూతనంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికైన పి. రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపిక నియామక పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. చిన్న చింతకుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, మరియు స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈయన వెంట మండల కో ఆప్షన్ మహమూద్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి, అనిల్ రెడ్డి, జి .ప్రతాప్, గూడూరు, శేఖర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# హైనా దాడిలో రెండు పెంపుడు కుక్కలు మృతి



**లింగాల,మేజర్ న్యూస్:** హైనా దాడిలో రెండు పెంపుడు కుక్కలు మృతి చెందిన ఘటన లింగాల మండల పరిధిలోని అవుసలికుంట గ్రామ శివారులోని సర్యాయి కుంట సమీపంలో మంగళవారం వెలుగు చూసింది. అవుసలికుంట గ్రామానికి చెందిన రైతు బోయ బాలస్వామి పొలంలో సోమవారం రాత్రి తనకున్న రెండు పెంపుడు కుక్కలు కట్టి ఇంటికి వచ్చాడు తిరిగి మంగళవారం ఉదయం వెళ్ళేసరికి అవి మృతి చెందడంతో చిరుత దాడి చేసిందని భయాందోళనకు గురయ్యాడు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలాన్ని పరిశీలించి కుక్కల పై దాడి చేసింది చిరుత కాదని హైనా అని గుర్తించారు. రైతులు ఎవరు ఆందోళనకు గురికావద్దని అటవీశాఖ అధికారులు సూచించారు. అటవీ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ పై కాంగ్రెస్ పార్టీకి ఎందుకంత వివక్ష



**గద్వాల మేజర్‌న్యూస్:** నిన్న అయోధ్యలో జరిగిన రాముల వారి విగ్రహ ప్రతిష్ఠ పై కాంగ్రెస్ పార్టీ ఎందుకంత వివక్ష చూపుతుంది అని జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి విమర్శించారు. మంగళవారం డీకే బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన అంటూ తప్పించుకొని తీరుగుతూ అయోధ్య రామాలయంలో రాములవారి విగ్రహ ప్రతిష్ఠ పై మాట్లాడక పోవడం సిగ్గు చేటు అన్నారు. మీ ప్రభుత్వం రావడానికి హిందువుల ఓట్లు లెవా.. లేక హిందువులు ఓట్లేయలేదా.. వారి మనోభావాలు మీకు అవసరం లేదా అంటూ మండిపడ్డారు. ఇంత పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా పండగ చేసుకుంటుంటే ఒక్క రోజు సెలవు ప్రకటించక పోవడం మీ నీచ రాజకీయానికి నిదర్శనం అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు గడిచిన కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్ళు పాలించినా.. ఈ విభజించి పాలించే మనస్తత్వం పోలేదు అన్నది నిజం అనేది మరోసారి ఒప్పుకున్నట్టు అయ్యిందని విమర్శించారు. 500 ఏళ్ల అయోధ్య రామమందిరా నిర్మాణ సమస్య ఈ కాంగ్రెస్ పార్టీ కి తెలవనిది కాదని, ఆ సమస్యను బూచిగా చూపి ఒక వర్గం వారి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చి కుటుంబాపాలన చేసి ఈ రోజు రామ మందిర నిర్మాణం గురించి మాట్లాడటానికి ఎలా అర్హులు అవుతారని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. లౌకిక పార్టీ మాది అని చెప్పుకుంటూన్న మీరు ఈ రోజు అయోధ్య లో రాములవారి విగ్రహ ప్రతిష్ఠ కు ఏ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాకపోవడానికి కారణమేంటి? హిందువుల మనోభావాలు మీకు అవసరం లేదా హిందు దేవలయాలపై ఎందుకంత వివక్ష అంటూ ప్రశ్నించారు. అన్ని మతాలను సమానంగా చూసే పార్టీ బీజేపీ మాత్రమే అందుకే ఎక్కడ కూడా ముస్లిం మత పెద్దలు రెచ్చగొట్టే వ్యాక్యలు కూడా చెయ్యలేదంటే వారి మనోభావాలను కాపాడుకుంటూ ఈ అయోధ్య సమస్యకు పరిష్కరం చూపడం లో మన ప్రధాని నరేంద్రమోడీ ఎంత రాజనీతితో పరిష్కరించాడో అర్థం చేసుకోవొచ్చు అని అన్నారు. సెక్యూలర్ పార్టీ అని చెప్పుకుంటూ దేశాన్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీ కి 2024 ఘోరపరాజయం తప్పదు అని జోష్యం చెప్పారు. 60 ఏళ్లలో మీరు సృష్టించి పోయిన సమస్యలను ఎన్నో వాటిని పరిష్కారం చేసిన పార్టీ బీజేపీ పార్టీ బీజేపీ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన రామ మందిర నిర్మాణాన్ని పూర్తి చేసి హిందువుల చిరకాల వాంఛను తీర్చి ప్రతి హిందువు మనసుల్లో బీజేపీ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, కార్యదర్శి దబ్బిలేటి నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు గీత రెడ్డి, శేఖర్ రెడ్డి, పాండు, మోహన్ రెడ్డి, ఓంకార్, పవన్ తదితరులు ఉన్నారు.

# పది ఫలితాల్లో వంద-శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - విద్యార్థుల ముఖాముఖిలో ఎంపీపీ విజయ్ కుమార్





**గద్వాల మేజర్ న్యూస్:** విద్యార్థులు శ్రద్ధగా చదివి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం గట్టు మండల పరిధిలోని ఆలూరు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖి చర్చలో ఎంపిపి విజయ్ కుమార్, ఎంవి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు , వారి తల్లిదండ్రులతో ముఖాముఖి చర్చ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్క విద్యార్థిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థికి ఎగ్జామినేషన్ కిట్ ను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఉప సర్పంచ్ వీరేశ్ బసాపురం, తుమ్మల చెర్వు గ్రామాల విద్యార్థుల ప్రయాణం కొరకు 2 సైకిళ్ళు వితరణ చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండ రెడ్డి, ఎంపీటీసీ ఆనంద్ గౌడ, ఐసిపిఎస్ అధికారిణి లక్ష్మి, ఎంవిఎఫ్ ప్రతినిధి సాయికుమార్, ఉప సర్పంచ్ వీరేశ్, మెస్త్రి తిమ్మప్ప, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి తిమ్మన్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సన్ గౌడ్ డీలర్ తిమ్మప్ప కుమ్మరి రాముడు సోములా నాయక్ గోపాల్ బాలు నాయక్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఉత్సవ కమిటీ కొత్తగా ఎన్నుకోవాలి

## - అది బీఆరెస్ గిరిజన కమిటీ - కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబుపేట మండల కేంద్రము బంజారా భవన్లో విలేకరుల సమావేశం ఏర్పాటులో బాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సోమవారం బిఆరెస్ పార్టీ నాయకులు కమిటీ విషయంలో ఏకపక్షంగా ఎన్నుకున్నారు అని అన్నారు. వారంతా బీఆరెస్ పార్టీకి చెందిన వారేనని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే విధంగా బంజారా ఆరాధ్య దైవమైన శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీని ఐక్యమత్యంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అందులో భాగంగా నిన్న నిర్ణయించిన అనగా 22 తేదీన పాత కమిటీని కొనసాగించాలన్న నిర్ణయాన్ని రద్దు చేస్తూ తేదీ : 28-1-2024 ఆదివారము ఉదయము 10 గంటలకు బంజారా భవన్లో ఏర్పాటు చేసి కొత్త కమిటీని చేయాలని గిరిజన నాయకులూ నిర్ణయించడం జరిగింది నిన్న చేసిన కమిటీ బీఆరెస్ గిరిజన కమిటి మాత్రమే కానీ సేవాలాల్ ఉత్సవ కమిటీ ఏ మాత్రము కాదు అని అన్నారు. ఈ కార్యక్రమములో వడత్యా నీల్యానాయక్ ఎస్టీ సెల్ జిల్లా వైస్ ఛైర్మన్ విస్లావత్ తారసింగ్ జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ కేతావత్ భాస్కర్ నాయక్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాట్రావట్ శంకర్ నాయక్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు కెతావత్ శంకర్ నాయక్ మండల ఉపాధ్యక్షులు వడిత్యావత్ గోపీచంద్ నాయక్ ఎస్టీ సెల్ మండల కన్వీనర్ సేవియ నాయక్ కోటీయ రమేష్ గోవిందు కిస్త్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిలబస్ పై అవగాహన కార్యక్రమం



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయంపరిధిలో ఉన్న బిఈడి కళాశాలల అధ్యాపకులకు మరియు ప్రిన్సిపల్‌లకు మారిన నూతన సిలబస్ పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిపార్ట్మెంట్ అఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్లు రామకృష్ణ,మృణాళిని, శంకర్, సునీత, లలిత,సరస్వతిలు అందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా ఎచ్ఓడి డా:విశ్వనాధ్, కొ ఆర్డినేటర్‌గా ప్రిన్సిపాల్ బషీర్‌అహ్మద్ లు వ్యవహరించారు. కార్యక్రంలో ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సర్ లక్ష్మి కాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు , అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ మధు సూధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ పొందిన రైతులకు ప్లాస్టిక్ డ్రమ్ములు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసిఐసిఐ ఫౌండేషన్ అభివృద్ధి అధికారి కే లింగస్వామి మాట్లాడుతూ ఆర్గానిక్ వ్యవసాయంలో డ్రమ్ములు ఉపయోగించుకొని తమ పంటలకు కషాయాలు తయారు చేసుకుని పురుగు నివారణ చేసి అధిక దిగుబడులు సాధించడానికి ఉపయోగించుకుంటారని ఆయన అన్నారు ఐసిఐసిఐ ఫౌండేషన్ రైతులకు అందించిన బయో ఇన్పుట్స్ లో ఇదొక భాగమని అన్నారు రైతుల ఖర్చులు తగ్గించి వారి యొక్క వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించి వారి ఆదాయ మార్గాలను పెంచడమే ఐసిఐసిఐ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ గంధం అంతయ్య. ట్రైలర్ లొక్య నాయక్ .రైతులు కాసన్న.మల్లేష్ .శ్రీరామ్ .రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

### : అల్లంపూర్ ఎస్సై ఎం రమేష్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** వాహనం నడిపే ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అల్లంపూర్ ఎస్సై రమేష్ అన్నారు. జిల్లా ఎస్పీ రీతియాజ్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు అల్లంపూర్ పట్టణ కేంద్రంలోని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు ధరించడంతో వారికి పుష్పగుచ్ఛముతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ హెల్మెట్ సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని అతివేగం ర్యాష్ డ్రైవింగ్ మద్యం తాగి డ్రైవింగ్ చేయడం మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటివి చేయవద్దని వాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు ఎస్సై అవగాహన కల్పించారు. అందులో భాగంగా మూడు రోజులపాటు హెల్మెట్ ధరించిన వారిని అభినందిస్తూ మూడు రోజుల తర్వాత హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించడంతోపాటు జరిమానాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ కుమార్,కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పియులోనే ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి - పీయూ జేఏసీ చైర్మన్ బత్తిని రాము



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్‌కు మంజూరు అయిన ఇంజనీరింగ్ కళాశాలను పాలిటెక్నిక్ కళాశాలలో కాకుండా పాలమూరు యూనివర్సిటీలోనే ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అకాడమిక్ భవనం ముందు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బత్తిని రాము మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అన్ని రంగాలతో పాటు సాంకేతిక రంగంలో కూడా వెనుకబడి ఉన్నదనీ అందులో భాగంగానే ఈ జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఏళ్ళు గడుస్తున్నా నేటికీ తరగతులు ప్రారంభించలేదని తక్షణమే తరగతులు ప్రారంభించాలని, అదేవిధంగా రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని, యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు తోపాటు సాంకేతిక రంగంలో కూడా నైపుణ్య అభివృద్ధి సాధించవచ్చని తద్వారా యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో స్వేరోస్ యూనివర్సిటీ అధ్యక్షుడు సురేందర్, ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ ,ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు పవన్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు విద్యార్థి సంఘాల నాయకులు దేవరాజు, చైతన్య, రవి, స్రవంతి, శివ, శీను, కృష్ణ పాల్గొన్నారు.

## ఓటరు జాబితా అభ్యంతరాలను జాప్యం లేకుండా పరిష్కరించాలి - కలెక్టర్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఓటరు జాబితా సవరణకై వచ్చిన అభ్యంతరాలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ అన్నారు. మంగళవారం ఆయన ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన అభ్యంతరాలు,కొత్త ఓటరు నమోదు,తదితర అంశాల పై ఈఆర్వోలు, ఏఈఆర్ఓ లతో టెలికాన్ఫిడెన్స్ నిర్వహించారు. సోమవారం ఒక్కరోజే జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాలలో సుమారు 7892 అభ్యంతరాలను పరిష్కరించడం పట్ల ఆయన ఈ ఆర్ ఓలను, ఏఈఆర్వోలను అభినందించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన ఫారాల పరిష్కారంతోపాటు, కొత్తగా ఓటరు నమోదు కై వస్తున్న ఫారాలపై సైతం ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా కొత్త ఓటరు నమోదు కై చేసుకున్న దరఖాస్తు కు ఇటీవలి పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేసే విధంగా తహసిల్దార్ లు, ఈఆర్వోలు దరఖాస్తుదారులకు సూచించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా పరిష్కరించిన అభ్యంతరాలు, ఇంకా పెండింగ్ లో ఉన్న ఫారాలు ,కొత్తగా స్వీకరించిన ఫారాల వివరాలను మండలాల వారిగా సమీక్షించారు. ఎఫ్ఎస్,డి ఎస్ ల పై సైతం దృష్టి సారించాలన్నారు. జాప్యం లేకుండా ఎప్పటికప్పుడే అభ్యంతరాలు పరిష్కరించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మహబూబ్నగర్ ఈఆర్వో శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపుకలెక్టర్ ,జడ్చర్ల ఈఆర్ఓ ఎస్ .మోహన్ రావు, దేవరకద్ర ఈఆర్వో ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, కలెక్టర్ కార్యాలయ ఎన్నికల విభాగం అధిపతి అఖిల ప్రసన్న తదితరులు హాజరయ్యారు.

## మన కెరియర్ తీర్చిదిద్దుకోవడం మన చేతుల్లోనే ఉంది

### - కార్పొరేట్ ఇన్స్టిట్యూషనల్ ట్రైనర్ బిజినెస్ కన్సల్టెంట్ కృష్ణ ప్రసాద్

### - బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం




**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** మనకెరియర్‌ను మలుచుకోవడం మన చేతుల్లోనే ఉందని కార్పొరేట్ ఇన్స్టిట్యూషనల్ ట్రైనర్, బిజినెస్ కన్సల్టెంట్ స్పీకర్ కృష్ణ ప్రసాద్ అన్నారు. బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్. మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృత్తి మార్గదర్శకత్వం వ్యక్తిత్వ వికాసం పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాల ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలలో నడుచుకునే విధానం, మెలకువలు, అలాగే ఉద్యోగాల అవకాశాల విషయంలో దశనిర్దేశం చేశారు. విదేశాలలో ఉద్యోగ అవకాశాలు విద్యా అవకాశాల గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుమానాలను కూడా నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం - ఎస్పీ రితిరాజ్



**గద్వల మేజర్ న్యూస్:** రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా నే రోడ్డు ప్రమాదాలను నివారించగలం అని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. రోడ్‌భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు భద్రతా నియమాల పై ప్రజలకు అవగాహ న కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అందులో భాగం గా మూడు రోజుల పాటు హెల్మెట్ ధరించిన వారిని అభినందిస్తూ మూడు రోజుల తరువాత హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించడం తో పాటు జరిమానా లు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా ఆయా పోలీస్ స్టేషన్ల అదికారులు తమ పరిధి లోని రోడ్ల పై వెళ్లే వాహనదారులు వారి భద్రత కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ హెల్మెట్ ధరించిన వాహన దారులకు పుష్పాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, బయటకు వెళ్ళిన తన కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని, అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కావున వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అందులో హెల్మెట్, షీట్ బెల్ట్ తప్పని సరి ధరించాలని , అతి వేగం, ర్యాస్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని పోలీస్ అదికారులు వాహనదారులకు సూచించారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి ప్రలోభాలను అరికట్టేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ.ఎస్.యం.ఎస్. (ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్) మొబైల్ యాప్ ను మరింత ఆదునికరించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం కేంద్ర ఎన్నికల కమిషన్ నుండి దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులతో ఈ.ఎస్.యం.ఎస్ యాప్‌ను ఉపయోగించటం పై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ సాంకేతిక అధికారి సంతోష్ ఫతారియ మొబైల్ యాప్ పనితీరు, ఉపయోగించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నోడల్ అధికారులకు వివరిస్తూ ఈ.ఎస్.యం.ఎస్ యాప్ ను తెలంగాణ ఎన్నికల సందర్భంగా ప్రవేశ పెట్టడం జరిగిందని, అప్పుడు జిల్లా కమిటీ మాత్రమే లాగిన్ అయి సీజ్ చేసిన మొత్తాన్ని యాప్ లో నమోదు చేసేవారమన్నరు. ప్రస్తుతం ఈ యాప్ ను ఆధునీకరించి ఎఫ్.ఎస్.టి., సర్విలియన్ స్టాటిస్టికల్ టీం, ఇతర సీజర్ బృందాలు ఈ మొబైల్ యాప్ ను ఉపయోగించి ఎక్కడ తనిఖీలు చేస్తారో అక్కడే పట్టుబడిన డబ్బు, లిక్కర్, ఇతర సామాగ్రి ని మొబైల్ యాప్ లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొబైల్ యాప్ లో ఫీడ్ చేసిన అనంతరం ఇది జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారి, కేంద్ర ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఒకసారి సీజ్ చేసిన వివరాలు అదేరోజు రాత్రి 12 గంటల వరకు మాత్రమే మార్పు చేర్పులకు అవకాశం ఉంటుందని 12 తర్వాత రాష్ట్ర ఎన్నికల కమిషన్ పరిధిలోకి వెళ్ళిపోతుందనీ తెలిపారు. అంతకు ముందు పలుసార్లు రికార్డులు రాయడం, డబుల్ రికార్డులు కావడం వంటి సమస్యలు ఉండేవని ఇక ఈ యాప్ ద్వారా ఎలాంటి సమస్యకు చెక్ పెట్టినట్లు అయిందన్నారు. ఈ మొబైల్ యాప్ పై త్వరలో నోడల్ అధికారులకు డెమో క్లాస్ ఇప్పించి సమర్థవంతంగా ఉపయోగించే విధంగా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.ఎస్పీ ఆనంద్ రెడ్డి, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## పాల రైతులకు రుణాలు



**శాంతినగర్ మేజర్ న్యూస్ :** మండలంలోని బుడమర్సు గ్రామానికి పాడి పశువులను కొనుగోలు చేసేందుకు రూ .7 లక్షల రూపాయలను మంగళవారం పాల రైతులకు పంపిణీ చేశారు. శాంతినగర్ హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో రుణాలను మంజూరు చేసి కొనుగోలు చేసిన పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించినున్నట్లు డైరీ మేనేజర్ రాజు తెలిపారు. అలాగే కొత్తగా డైరీ ఫాం లను ఏర్పాటు చేసేందుకు ప్రస్తుతం పాలు పోసేటటువంటి రైతులకు ప్రత్యేక రుణాలను కూడా ఇవ్వనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ గజేంద్ర రెడ్డి, పాల కేంద్రం నిర్వాహకులు రాజా, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మట్టిదిబ్బలు తొలిగించండి

### - మున్సిపల్ కమిషనర్‌కు సిపిఎం నాయకుల వినతి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తాలోని విజయ నర్సింగ్ హొమ్ ముందర ఉన్న మట్టి దిబ్బలను తొలగించాలని జడ్చర్ల మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్‌కు సిపిఎం నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు . స్థానిక ఎల్ఐసి కార్యాలయం నుండి బిఆర్ఆర్ డిగ్రీ కళాశాల వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు కోసం రోడ్డును ఇరువైపులా తవ్వి పూడ్చక పోవడంతో పాదాచారులకు, వాహన దారులకు ఇబ్బందిగా మారి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని నాయకులు పేర్కొన్నారు. మిషన్ భగీరథ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన దాదాపు నెల రోజుల కిందట తీసిన గుంతలు మూయలేదని, రోడ్డు నిర్మాణ పనులు సైతం నత్తనడకన నడుస్తున్నాయని, ఒకవైపు రోడ్డుపూర్తి అయినా తర్వాత మరో సైడు వేయాలని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి .సత్యయ్య సీఐటీయూ జిల్లా నాయకలు బాగీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## 25న విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** భారతదేశ భవిష్యత్తు బాల్యం ఆ బాల్యానికి చిరు ప్రాయం నుండి దేశభక్తి సామాజిక దృక్పదని పిల్లల మనసులో నింపాలని ప్రజా నాట్యమండలి జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఆశన్న అన్నారు. మంగళవారం రోజు ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ శాంతిని సామరస్యాన్ని భిన్నత్వాన్ని వైవిధ్యాన్ని ఆస్వాదించడం అలవర్చుకునేలా చేయాలన్నారు. తోటి వారి కోసం సొంత లాభం మానసిక పరివర్తనను పెంపొందించుకునేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులను సృజన శీలురుగా తయారు చేయాలని సాహిత్యం కలలు సమాజ చైతన్యానికి దోహద పడతాయి అన్నారు. ఒక దేశ సంస్కృతి నిర్మతలు కళాకారులే సాహిత్యం కలలపై ఆసక్తిని పెంపొందించేందుకు చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనవరి 25న దేశభక్తి అభ్యుదయం పై విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ప్రేమ వివాహం చేసుకొని రక్షణ కల్పించాలని నూతన వధూ వరులు మంగళవారం మిడ్జిల్ పోలీసులను ఆశ్రయించారు మండల పరిధిలోని తమడ కుంట తండాకు చెందిన శ్రీరామ్ (25). కొత్తూరు గ్రామానికి చెందిన కీర్తి (19). కొంతకాలంగా ప్రేమించుకు న్నాడు ఇద్దరి కులాలు వేరు కావడంతో పెద్దలు అంగీకరిం చరని తెలిసి కులాంతర వివాహం చేసుకు న్నారు అనంతరం మిడ్జిల్ పోలీసులను ఆశ్రయించారు. ఇద్దరు మేజర్ల కావడంతో చట్ట ప్రకారం వారి సొంత నిర్ణయం తీసుకునే హక్కు ఉండటంతో పోలీసులను ఆశ్రయించారు దీంతో ఇరు కుటుంబాలను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు వధూవరులు ఇద్దరు మేజర్లు కావడంతో వారికి ఇబ్బంది పెట్టొద్దని కుటుంబ పెద్దలకు ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు సూచించారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం చేసిన ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండలంలోని కొల్లూరు గ్రామపంచా యతి కి చెందిన తంగేలపల్లి నర్సమ్మ %ః/శీ% తంగేలపల్లి సాయిలు.గత రెండు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం స్వర్గస్తులైనారు.చాలా బీద కుటుంబం అని ఈ విషయాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డికిదుశ్వంత్ రెడ్డికి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయన్నీ వారి కుటుంబానికి కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా ఇచ్చి పరామర్శించారు. అదేవిదంగా ప్రభుత్వం పరంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గుర్తింపు తేవాలి - డీఈఓ రవీందర్

### - కౌకుంట్ల, పేరూరు, అప్పంపల్లి, పాఠశాలల ఆకస్మిక తనిఖీ







**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల, పేరూర్,అప్పంపల్లి, ఉన్నత పాఠశాలకు జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు ఉందని దాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ అన్నారు. మంగళవారం మహబూబ్నగర్ డిఇఓ రవీందర్ అప్పంపల్లి పేరూరు, కౌకుంట్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవాలని చదివిన దానిని గుర్తుంచుకొని వార్షిక పరీక్షలు చక్కగా రాసి మంచి గ్రేడును సాధించి పాఠశాల పేరును నిలబెట్టాలని డీఈఓ కోరారు. పరీక్షలపై పట్టు సాధించేందుకు జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ ను రూపొందించిందని విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. పదోతరగతి లో సాధించిన మార్కుల ఆధారంగానే విద్యార్థులకు అనేక అవకాశాలు ఉంటాయని కష్టపడి చదివితే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని డి ఈ ఓ అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు కోసం ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. డీఈవో వెంట సీఎంఓ బాలు యాదవ్ ఉన్నారు. డీఈఓ కు స్వాగతం పలుకుతున్న అప్పంపల్లి, కౌకుంట్ల, ఉపాధ్యాయులు విద్యార్థులు.ఈ కార్యక్రమంలో కౌకుంట్ల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహరాజ్, అప్పంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, పేరూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు యుక్త వయసులో ఆకర్షణకు గురికారాదు : దామరగిద్ద పోలీసులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ %ఖూా% ఆదేశాల మేరకు దామరగిద్ద మండలంలోని మొగల్ మడక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు అపరిచటత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, బాల్యవివాహాలు, చైల్డ్ లేబర్, అతిగా సెల్ఫోన్ వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, దొంగతనాలు, మూఢనమ్మకాలు, యుక్త వయసులో యువత ఆకర్షణ, అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు మాటల ద్వారా పాటల ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రాములు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు స్కూల్, కాలేజ్ వయస్సు వచ్చేసరికి ఆకర్షణకు ప్రేమ, వ్యామోహానికి గురై జీవితాలు నాశనం చేసుకోవడం జరుగుతుందని అలాంటి వాటికి దూరంగా ఉండాలని చదువుకునే వయసులో మనం అనుకున్న లక్ష్యాన్ని, ఒక గోల్ ని ఏర్పాటు చేసుకుని దాన్ని సాధించేవరకు బాగా కష్టపడి చదువుకోవాలని ఎలాంటి ఆకర్షణకు గురికాకుండా మన దృష్టి అంతా చదువు మీదనే ఉండాలని అలాగే తమ తల్లిదండ్రులు చేసే కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మనం కష్టపడి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, మన ఊరికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం పోలీసులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుక్యా నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీలకు వాగ్దేవి విద్యార్థిని సుప్రజ ఎన్నిక



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తేదీ 28న తమిళనాడులోని దిండిగల్ పి ఎస్ ఎన్ ఎ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే జాతీయస్థాయి యోగా పోటీలకు జూనియర్ విభాగం నుండి జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన సుప్రజ ఎన్నికయ్యింది. మంగళవారం వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి సుప్రజను ప్రత్యేకంగా అభినందించారు. విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జీవితంలో ఒక సక్సెస్ ఫుల్ పర్సన్ గా, ఆదర్శమైన వ్యక్తిగా నిలవాలని విద్యార్థికి సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, జిల్లా యోగాసన్ స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సాయికుమార్, ట్రెజరర్ సురేష్ మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే కఠిన చర్యలు

### : ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట మేజర్‌న్యూస్ :** శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు. మంగళవారం విలేఖర్ల సమావేశం లో మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్ర లో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనలో 07 మందిపై ఇప్పటికే పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగింది. మరి కొంత మందిపై విచారణ చేస్తున్నామని అన్నారు. వారికి సంబంధించిన వివరాలు, వీడియోస్ తమ దగ్గర ఉన్నాయని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ప్రజలు నమ్మరాదని సూచించారు. అల్లర్లు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై, అడ్మిన్ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని మతాల వారు శాంతియుతంగా ఉండి సోదరా భావం కలిగి ఉండాలని మరియు కుల మతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలని అన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
24 జనవరి 2024

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి























**తెలకపల్లి మేజర్ న్యూస్ :** స్వతంత్ర వీరుడు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్ గౌడ్, ఎం శివ ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించిన గొప్ప నేత సుభాష్ చంద్రబోస్ అని వారన్నారు. నేటి తరానికి ఆదర్శ నాయకుడని అలాంటి నాయకుని అడుగుజాడలో పైనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏం విజయ్ గౌడు, సువర్ణ, రామస్వామి, రమేష్ గౌడ్, అనూష, అనిత, బాలమణి, రేణుక, సునీత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

***యువతకు స్పూర్తి ప్రధాత నేతాజీ***

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి యువతకు స్పూర్తి ప్రధాత అని పలువురు యువజన నాయకులు కొనియాడారు. నేతాజీ 127వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం గణేష్ యూత్ సేన ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని కావేరమ్మ పేట గ్రామ చావిడి వద్ద గల నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుక్క మహేష్, నాయకులు బి కే ఆర్, బుక్క లక్ష్మయ్య, గోద తిరుపతయ్య, మల్లేష్, యాదయ్య, బుక్క నర్సింహులు, బుక్క శ్రీనివాసులు, శేఖర్, వెంకటయ్య, శివకుమార్, గణేష్ యూత్ సేన అధ్యక్షులు గోనెల నరేందర్, సభ్యులు మిద్దె నాగరాజు, బుక్క శివ కుమార్, గుండు చంద్రశేఖర్, గుండు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

***సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు***

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లోని సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు చిగుళ్ళపల్లి నర్సింహులు ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ దేశానికి స్వాతంత్ర్య పోరాట యోధులలో సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య పోరాట యోధులలో సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు అని అన్నారు. ఆయన స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థ ద్వారా దేశ ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ఎందరో యువతను తన పోరాట పటిమ స్ఫూర్తితో దేశానికి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన ఘనత ఆయనకే దక్కింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు విజయ్ కుమార్ వెంకటేశ్వరప్ప వేణునాధం పాండయ్య శివ సామి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

***ప్రభుత్వ డిగ్రి కళాశాలలో ఘనంగా నేతాజి జయంతి వేడుకలు***

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా మాట్లాడుతూ నేతాజీ ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుతం యువత నడుచుకోవాలని ఆయనలోని త్యాగం స్ఫూర్తి గర్వించదగ్గ విషయమని తెలిపారు స్వాతంత్ర ఉద్యమ సమయంలో నేతాజీ పాత్ర ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఖాజాబీ ఇతర అధ్యాపక బృందము విద్యార్థులు పాల్గొన్నారు.

***యువకులు నేతాజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి***

***ప్రాంత సేవ ప్రముఖ్ శివ శంకర్ జీ***

**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మఖ్తల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంత సేవ ప్రముఖ్ శివశంకర్ జీ మాట్లాడుతూ... నేతాజీ తన జీవితాన్నంతా దేశం కోసం అంకితం చేశారని కొనియాడారు. నేతాజీ జీవితం దాదాపు అజ్ఞాతవాసం లాంటిదేనని, జీవితంలో ఎక్కువ భాగం ప్రవాసంలో గడిపారన్నారు. దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడన్నారు. ప్రపంచం మొత్తం నేడు భారత్ వైపు చూస్తోందన్న ఆయన.. నేతాజీ కలలు ఇంకా నెరవేరలేదని వారు పేర్కొన్నారు. అందరు కలిసి వాటిని సాధించాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని వ్యాప్తి చేయవచ్చున్నారు. అనంతరం నేతాజీ జయంతి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్, అంజి రెడ్డి, గోపాలం పిఈటి, ఏబీవీపీ పూర్వ నాయకులు కొండయ్య,నర్సింహ గౌడ్, శరణ్, రాజు, నిఖిల్, వినయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

***నిజమైన భారత జాతిపిత సుభాష్ చంద్రబోస్***

***ఏబీవీపీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు***

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ఏబీవీపీ రాజాపూర్ మండల్ శాఖ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్127 వ జయంతి వేడుకలు మంగళవారం మండల్ కేంద్రం లోని అగస్త్య విద్యాలయంలో నేతాజీ చిత్ర పటానికి పువ్వుల మల్లలతో సత్కరించటం జరిగింది. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి మల్లాడుతూ ఆంగ్లేయులను గడగడలాడించి , మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని నినదించిన ధీశాలి, బ్రిటిష్ వారి వెన్నులో వణుకుపుట్టించి భారతావనిపై మొట్టమొదటిసారిగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన వీరుడు, భారతదేశపు మొట్టమొదటి సైన్యాధిపతి, భారతదేశ మొట్టమొదటి ప్రభుత్వాన్ని ప్రకటించిన తొలి భారత ప్రధాని, నిజమైన భారత జాతిపిత, అయినటువంటి మరణంలేని మహనీయుడు అని అన్నారు.

**ఉట్కూర్ మేజర్న్యూస్:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని %వీూఖూా% నిడుగుర్తి పాఠశలలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలో అత్యున్నత %×జూ% సివిల్ సర్వీస్ పరీక్షలో దేశంలోనే 4వ స్థానం పొంది ఉన్నత ఉద్యోగం లో చేరకుండా గాంధీజీ సహాయనిరాకరణ ఉద్యమానికి ప్రేరణ పొంది అన్నిటినీ వదిలి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం జరిగింది. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నప్పుడే దేశానికి స్వాతంత్ర్యం కోసం అహింస విధానం నచ్చక శత్రువుకి శత్రువు మిత్రుడు అనే సామెత ప్రకారం బ్రిటన్ కి శత్రువు అయిన జర్మనీ తో స్నేహం చేసి ఆజాద్ హింద్ ఫౌజ్ అనే ఆర్మీని స్థాపించి ఛలో ఢిల్లీ, జై హింద్ అంటూ పోరాటానికి సిద్ధపడిన వీరుడు నేతాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, లియాకత్,శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో వి హెచ్ పి ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ... నేతాజీ తన జీవితాన్నంతా దేశం కోసం అంకితం చేశారని కొనియాడారు. నేతాజీ జీవితం దాదాపు అజ్ఞాతవాసం లాంటిదేనని, జీవితంలో ఎక్కువ భాగం ప్రవాసంలో గడిపారన్నారు. దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడన్నారు. ప్రపంచం మొత్తం నేడు భారత్ వైపు చూస్తోందన్న ఆయన.. నేతాజీ కలలు ఇంకా నెరవేరలేదని వారు పేర్కొన్నారు. అందరు కలిసి వాటిని సాధించాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని వ్యాప్తి చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఆర్ఎస్ఎస్ బజరంగదళ్ శివన్న కురువ రమేష్, చింతకాయల శంకరయ్య భోగం భాస్కర్ ఆకుల అంజన్న, హోటల్ మధు లంకాల రవి. శరత్. వడ్ల రవి. గొల్ల బాలన్న శ్రీకాంత్. కరెంటు పాపారాయుడు. తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ మేజర్ న్యూస్:** యువతరం హృదయాలలో దేశభక్తిని పెంపొందించి, బ్రిటిష్ వలస పాలన నుంచి భారతదేశం విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ భావితరాలకు ఆదర్శమూర్తి నేతాజీ 127వ జయంతి వేడుకలను మరికల్ మండల కేంద్రంలో వివేకానంద యువజన వారోత్సవాల్లో భాగంగా యువక మండలి ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీల్లో పది పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతి శ్రీభారతి, రెండవ బహుమతి గురుకుల కోటకొండ, మూడవ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ బాలుర పాఠశాల విద్యార్థులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమం లో మరికల్ యువక మండలి అధ్యక్షులు రవికిరణ్, గ్రామ సర్పంచ్ కె.గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, రాజేష్, మనోరంజని మేడం, లక్ష్మికాంత్, పట్టయ్య, రఘు,చంటి, వేంకటేష్, నవీన్, రాజేందర్, మహేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మల్లురవిని సన్మానించిన అఖిల పక్ష ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ, డాక్టర్ మల్లు రవి ని నియమించినందున మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎంపీ కాలనీలో డాక్టర్ మల్లు రవి ఇంట్లో కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, శివకుమార్, శ్రీనివాసులు సాగర్, రాములు, చందు తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు. మల్లు రవి మరెన్నో పదవులు ఇంకా పొందాలని నాగర్ కర్నూల్ పార్లమెంటరీ సీటు దక్కించుకొని గెలిచి కేంద్ర ప్రభుత్వంలో మంత్రి కావాలన్నారు. మఅలాగే వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ, వారితో మర్యాదగాపూర్వకంగా వనపర్తి రాజకీయాలు, తదితర అంశాలు మల్లు రవి మాట్లాడిన్నట్లు వారు చెప్పారు..

## పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలి

### - డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు ఎన్నికలు ఈనెల 29 తారీకు సోమవారం జరగనున్నవి. నవాబుపేట్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ పోటీకి అర్హత ఉన్నవాళ్లు పోటీ చేసి ఆసక్తి చూపించి అన్ని పాఠశాలలలో అన్ని కమిటీలు కాంగ్రెస్ పార్టీ తరఫునని ఉండాలని నేను కోరుతున్నాను. ఆయా గ్రామాల పాఠశాలల్లో ఉన్న తల్లిదండ్రుల లిస్టును ఈరోజు ప్రధానోపాధ్యాయులను కలిసి మీరు ఒక జిరాక్స్ లిస్టును తీసుకొని అందరూ సమావేశమై కార్యాచరణ మొదలుపెట్టాలని కోరారు.

## ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ లో మరికల్ అనూషకు బంగారు పతకం




**మరికల్ మెజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రానికి చెందిన కురువ కంతి అనూష 2024 జనవరి 20-21 తేదీలలో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ లీగ్‌లో హార్డ్ స్టైల్ వెపన్‌లో 1వ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. అలాగే అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్‌కు ఎంపికైనది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నాగరాజు సాయమ్మ మాట్లాడుతూ తమ కూతురు ఖేలో ఉమెన్స్ కిక్ బాక్సింగ్ పోటీలో బంగారు పతకం సాధించినందుకు సంతోషం వ్యక్తం చేసి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, పెద్దలు అనూషను అభినందించారు.

## బిజెపి పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బీజేపీ పార్టీ పై అనుచిత వ్యాక్యాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని జిల్లా బీజేపీ అధ్యక్షులు డి.నారాయణ హెచ్చరించారు. మంగళవారం వనపర్తి పట్టణంలో ని రాజీవ్ చౌరస్తా లో బీజేపీపై కాంగ్రెస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అధ్యక్షతన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా దేవాలయ నిర్మాణానికి నోచుకోని ప్రపంచ ఆరాధ్య దైవం శ్రీరాముడు టెంట్ కింద కొలువై ఉన్నాయన్నారు. స్వాతంత్రం వచ్చినాక అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరలేపి రామాలయాన్ని వివాదంలోకి నెట్టింది తప్ప పరిష్కారానికి మార్గం కనుక్కో లేదని తీవ్రంగా విమర్శించారు.జనవరి 22న అయోధ్యలో రాముడి పున ప్రతిష్ట సందర్భంగా అస్సాం రాష్ట్రంలో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న జోడో యాత్రలో ఆ రాష్ట్ర పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా యాత్ర వెళ్లే మార్గాన్ని దారి మళ్లించమన్నందుకు యాత్రలో ఉన్న కాంగ్రెస్ గుండాలు అక్కడున్న మూకలను రెచ్చగొట్టి అల్లర్లు జరగడానికి ప్రయత్నం చేశారని ఆయన చెప్పారు. కానీ పోలీసులు కాంగ్రెస్ కుట్రలకు అడ్డుకట్ట వేయడంతో తన యాత్రకు మైలేజ్ రాలేదని దురుద్దేశంతోనే బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ యాత్ర మీద దాడి చేశాయని, అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట వార్తలను జాతీయ మీడియాలో రాకుండా ప్రయత్నం చేశారని విమర్శించారు, వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి డా. చిన్నా రెడ్డి కొవ్వొత్తులు చేత పట్టుకొని నిరసన చేస్తూ బిజెపి గుండాలు కాంగ్రెస్ పార్టీ నాయకుల పై దాడి చేశారని తన స్థాయికి తగని మాటలు మాట్లాడారన్నా రు. దేశం కోసం ధర్మం కోసం పనిచేసే బిజెపి పార్టీలో గుండాలు ఉండరని, కాంగ్రెస్ పార్టీ అంటేనే గుండాలు, దొంగలు,రౌడీల పార్టీ అని ప్రజలందరికీ తెలుసునని మాజీ మంత్రి తన స్థాయిని దిగదర్చుకొని మాట్లాడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు ఏ. సీతారాములు శ్రీమతి సుమిత్రమ్మ ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి పి. విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, అధికార ప్రతినిధి గొర్ల బాబురావు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ పార్లమెంట్ కో కన్వీనర్ డి ప్రవీణ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సామేలు పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ప్రధాన కార్యదర్శిలు సూగూరు రాములు మామిళ్ళపల్లి రాయన్న సాగర్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ జిల్లా నాయకులు డి సుబ్రహ్మణ్యం విజయ సాగర్ సురేందర్ ఓంప్రకాష్ చారి విక్రమ్ శంకర్ రఘు చుక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కారుకొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు టైం, బెల్టు, గుర్తింపు కార్డులు పంపిణీ



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని కారుకొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ చెన్నయ్య ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాల ఉండాలని, విద్యార్థులు మానసికంగా చదువు పట్ల శ్రద్ధ వహించాలని సంకల్పించి 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు రూ.20000 విలువైన టై, బెల్టు మరియు బ్యాడ్జు అందించామని తెలిపారు. అదేవిధంగా మల్లేపల్లి రమేష్ మరియు వారి తమ్ముడు మల్లేపల్లి చంద్రకాంత్ ఆర్మీ కూడ 230మంది విద్యార్థులకు రూ.15000 విలువైన %×ణ ఋతీఎం% కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం మరిచిపోమని, మా పాఠశాల పదో తరగతిలో 100శాతంఫలితాలు తేవడానికి కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## పరీక్ష పై చర్చ కార్యక్రమం



**మహబూబ్ నగర్ విద్యావిభాగ మేజర్ న్యూస్ :** మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో పరీక్ష పై చర్చ కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. జిల్లాలోని 10 కేంద్రీయ విద్యాలయ పాఠశాలనుండి వంద మంది విద్యార్థులు పాల్గొన్నారని ప్రిన్సిపల్ సురేందర్ తెలిపారు. పోటీలకు ముఖ్యఅతిథి మరియు న్యాయ నిర్ణేతగా మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ బాలికల -1 పాఠశాల నుంచి నవ్యశ్రీ పాల్గొన్నారు. చిత్రలేఖన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ సురేందర్, సీనియర్ అధ్యాపకులు దశరథమ్, గీత మరియు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ట్రాలీ చోరీ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని హెచ్పి పెట్రోల్ బంక్ దగ్గర నిలిచి ఉన్న ట్రాక్టర్ ట్రాలీ ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని బాధితుడు బోడి శ్రీనివాసులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన బోడి శ్రీనివాసులు ట్రాక్టర్ ట్రాలీ ఏపీ 22 బి 7365 నెంబర్ గల ర్యాలీని హెచ్పి పెట్రోల్ బంక్ దగ్గర ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపల్ రమేష్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ మైనారిటీ గురుకుల పాఠశాలలమరియు కళాశాల బాలుర 2 న్యూటన్ లో 2024- 25 సంవత్సరానికి గాను ఐదవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం సిఈసి, హెచ్ఈసి గ్రూపులలో మొత్తం సీట్లకు గాను 6,7,8,9 తరగతులకు మిగిలి ఉన్న సీట్లకు గాను అడ్మిషన్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె. రమేష్ మంగళవారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. రమేష్ మాట్లాడుతూ, జనవరి 18, 2024 నుండి ఫిబ్రవరి 6 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను మైనారిటీ ముస్లింలు క్రైస్తవులు పార్శీలు, జైనులు, సిక్కులు, బౌద్ధులు, నాన్ మైనారిటీ విద్యార్థులు అయిన -ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలు అర్హులని తెలిపారు. 5వ తరగతిలో ముందుగా దరఖాస్తు చేసుకున్న ముస్లిం మైనారిటీలకు అడ్మిషన్ లభిస్తుందని తెలిపారు. నాన్ మైనారిటీ సీట్లకు గాను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేస్తామని అన్నారు .ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 7995057900, 8143860780, 9052247876 నంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## దేవాలయ భూములను పరిశీలించిన అధికారులు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** వడ్డేపల్లి మండల పరిధిలోని బుడమర్సు గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ భూమిని ఎండోమెంట్ అధికారులైన ఎడ్యుకేటివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరి, దేవదాయశాఖ అధికారులు కవిత, తిరుపతి, మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఉన్న 79 సర్వే నంబర్లు 13 ఎకరాల 12 గుంటలు భూమిని పరిశీలించి అందులో ఉన్న కంప చెట్లను తొలగించాలని సిబ్బందికి సూచించడం జరిగింది. ఆలయాన్ని సందర్శించి దేవునికి సంబంధించిన ధూప దీప నైవేద్యాన్ని గురించి పూజారిని అడిగి తెలుసుకున్నారు. పొలంలో ఉన్న కంప చెట్లను తక్షణమే తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. పొలాన్ని ఉపయోగంలోకి తెచ్చినట్లయితే కౌలు ఇచ్చి వచ్చినటువంటి డబ్బులతో దేవునికి ధూప దీప నైవేద్యానికి ఉపయోగపడుతుందని రైతులు అధికారులకు తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేద్దాం

### - ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురాం




**పానగల్ (మేజర్ న్యూస్):** మండలంలోని గ్రామాలలో రానున్న వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడతామని ఇన్చార్జి ఎంపీడీవో రఘురాం కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ తాగునీటి విడుదలలో జరుగుతున్న జాప్యం పై చర్యలు చేపడతామని సంబంధిత ఏఈ లక్ష్మీ కుమార్ పంచాయతీలకు తెలిపారు. ఉపాధి హామీ గ్రామ పంచాయతీల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు, కార్యక్రమంలో ఏపీఓ కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కనీస వసతులే కల్పించలేకపోతే దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు కనీస వసతులే కల్పించలేకపోతే దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించి, మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా ఆర్ఓ ప్లాంట్ ను రిపేర్ చేయకుండా జాప్యం చేసారంటే, విద్యార్థుల పైన, విద్యావ్యవస్థ పైన గల గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధానాలు అర్థం చేసుకోవచ్చు అని ఆయన అన్నారు. కనీసం విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు కూడా పదిసంవత్సరాలపాలనలో బిఆర్ఎస్‌కు సమయం లేకపోయిందా అని ఆయన ప్రశ్నించారు. ఇకనుంచి పాఠశాల లో కానీ, కళాశాలలో కానీ విద్యార్థులకు ఏవిధమైన మౌళిక సదుపాయాలు కావాలన్నా, ఏ సమస్యలు ఉన్న వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి, నేను మరియు జిల్లా అధికారులు కూడా సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ గోపాల్, భగవంతాచారి, లెక్చరర్స్ నందూరి శ్రీనివాస్, నర్సింహరెడ్డి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 29న పాఠశాల యాజమాన్య కమిటీలకు ఎన్నికలు

### - డిఈవో గోవిందరాజులు - నోటిఫికేషన్ విడుదల - చేతులెత్తే పద్ధతిలో ఎన్నిక

### - తల్లిదండ్రుల జాబితా సిద్ధం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలకు నగారా మోగింది. ఈ నెల 29న ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ పాఠశా లల్లో ఎన్నికలు నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారనీ డీఈవో డాక్టర్ గోవిందరాజులు తెలిపారు. 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు సభ్యులుగా చేతులెత్తి ఎన్నుకునే విధానం ద్వారా ఎన్నిక చేపట్టనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు మరియు రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. 2019లో ఎస్ఎంసీల ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత కరోనా కారణంగా ప్రభుత్వం కమిటీల కాలపరిమితిని పొడిగిస్తూ వచ్చింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల కావడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పాఠశాల పరిధిలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికల్లో పాల్గొనే విధంగా హెచ్ఎం లు 20.01.2024 న నోటిఫికేషన్ మరియు ఓటరు (తల్లిదండ్రుల) జాబితా విడుదల చేశారు. 20.01.2024 రోజు ప్రకటించిన ఓటరు (తల్లిదండ్రుల) జాబితా పై అభ్యంత రాలు తీసుకున్న అనంతరం 24.01.2024 రోజు తుది ఓటరు జాబితావిడుదల చేసి, 29న ఎన్నికలు నిర్వించనున్నారు. అదే రోజు ఎస్ఎంసీ తొలి సమావేశం నిర్వహిస్తారు. ఈ ఎన్నిక ప్రక్రియను హెచ్ఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. పాఠశాలలోని ప్రతీ తరగతిలో ముగ్గురు సభ్యులను ఎన్నుకుం టారు. వారంతా కలిసి ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుంటారు. ఆరుగురు ఎక్స్ అఫిషియో, ఇద్దరు కోఆప్షన్ సభ్యులు ఉంటారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో ఉంటారు. బడిలో చదివే పిల్లల తల్లిదండ్రులే సభ్యులుగా కొనసాగు తారు. ఎప్పుడైనా వారి పిల్లలు పాఠశాలను వదిలి వెళ్తే ఈ పదవి కోల్పోతారు. ఒక విద్యార్థి తల్లి, తండ్రి లేదా సంరక్షకుల్లో ఒకరికి మాత్రమే ఓటేసేందుకు అర్హత ఉంటుంది. ఎన్నికల సమయంలో ఓటరు జాబితాలోని 50 శాతం మంది హాజరు కావాల్సిందే. చేతులెత్తే పద్ధతి లేదా మూజువాణి ఓటుతో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. తప్పనిసరి పరిస్థితుల్లో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ ఉంటుంది. ఈ కమిటీల్లో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్త, మహిళా సమాఖ్య సభ్యురాలిగా ప్రాతినిధ్యం కల్పిస్తారు. కేటగిరీల వారీగా రిజర్వేషన్లు అమలు చేస్తారు. ఎస్ఎంసీల బాధ్యతలు : పాఠశాల యాజమాన్య కమిటీలు మధ్యాహ్న భోజనం నిర్వహణ, విద్యార్థుల హాజరు, యూనిఫాం, పాఠ్యపుస్తకాల పంపిణీని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాల్సి ఉంటుంది. అదేవిధంగా మన ఊరు- మన బడి పను లను పర్యవేక్షించాలి. పాఠశాలల్లో మూత్రశాలలు, తాగునీరు, క్రీడా సామగ్రి తదితర సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించాలి. పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలి. చైర్మన్, హెచ్ఎం జాయింట్ ఖాతాలో పాఠశాల అభివృద్ధి నిధులను జమ చేస్తారు. ఇరువురి సంతకాలతో నిధులు వినియోగించాల్సి ఉంటుంది. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కమిటీ సమా వేశం నిర్వహించి పాఠశాలలోని సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1 నుంచి 8వ తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీని ఏర్పాటు చేస్తాం. అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహిస్తాం. 29వ తేదీన ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు నిర్వహిస్తాం. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు కొత్తగా ఏర్పడిన కమిటీ సమావేశం నిర్వహిస్తా%శీ% అని నాగర్ కర్నూలు డీఈఓ డాక్టర్ గోవిందరాజులు తెలిపారు.

## 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేయాలి

### - బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీరం



**పానగల్ (మేజర్ న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా ఆరు గ్యారెంటీలతోపాటు ఇతర హామీలన్నింటిని పక్కాగా అమలు చేయాలనీ కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పిన విధంగా ప్రభుత్వానికి 100 రోజుల గడువు ఇస్తామని ఆ తర్వాత హామీల అమలుకై ప్రభుత్వంపై పార్టీ ఆధ్వర్యంలో ఒత్తిడి తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వం కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరు చేసిన రూ.25 కోట్ల నిధులను వెనక్కి పంపి అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణం కోసం టెక్నికల్ మంజూరు రావటం జరిగిందని రిజర్వాయర్ నిర్మాణం కోసం నిధులు కేటాయించి మండలంలో సాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే మళ్ళీ మూడు నెలల పాటు హామీల అమలులో కాలయాపన చేయొచ్చు అనేది ప్రభుత్వ ఉద్దేశంగా ఉందని ఆయన విమర్శించారు, కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కాపాడుకుంటామని ఇటీవల పెద్దకొత్తపల్లి మండలంలోని గంట్రావుపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త హత్యకు గురైతే అతని కుటుంబానికి అండగా ఉండి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరపున రూ.5లక్షల సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పార్లమెంటు ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు రంగినేని అభిలాష్ రావు, మాజీ రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.